ఆ సంస్థ తిరిగి అభ్యర్థులకు పాల్గొనడానికి పరిస్థితుల్లోనూ అనుమతించడం జరగదని ఇలాంటి మతతత్వసంస్థలతో వ్యవహరించినట్లే ఆ సంస్థల్లకూడా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని శ్రీ రజనీపటేల్ హెచ్చరించారు.

కేరళలో యువజనులు కాంగ్రెస్ నాయకత్వాన్ని చేపట్టినందుకు హర్షం వ్యక్తంచేస్తూ ఇతర రాష్ట్రాలు కూడా కేరళ అనుభవాన్ని పాటిస్తాయన్న ఆశాభావం వ్యక్తంచేశారు.

తమిళనాడు కాంగ్రెస్ కార్యకర్తలపై గురుతరమైన బాధ్యత వున్నదని, సమస్యంగా ప్రజలకు సేవచేయడమే ప్రధానమని శ్రీమతి గాంధీని బలపరచడమే కాకుండని ఆయన అన్నారు

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎ. కె. ఆంటోని సభకు అధ్యక్షత వహించారు.

చితున వాణిజ్య రాయితీల రద్దు

ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 13

వాణిజ్యానికి వర్తించిన (ఇన్సెంటివ్) ప్రత్యేక రాయితీలను రెండు దశలలో ఉపసంహరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ రాయితీలలో 1976 జూలై నుండి 75 శాతాన్ని, 1977 జూలైనుండి మిగిలిన 25 శాతం ఉపసంహరించబడుతుంది.

భారత పరిణామాల పట్ల అమెరికాలో సదవగాహన

వ్యాయశాఖమంత్రి గోఖలే వెల్లడి

న్యూఢిల్లీ, మే 13

ఇటీవల భారత్‌లో జరిగిన పరిణామాల పట్ల ప్రస్తుతం అమెరికాలో సదవగాహన ఏర్పడిందని కేంద్ర న్యాయశాఖమంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే వెడిక్కడ చెప్పారు.

న్యూయార్క్‌లో జరిగిన సముద్ర జలాల సమావేశంలో పాల్గొని శ్రీ గోఖలే వెడిక్కడ తిరిగివచ్చారు.

అమెరికాలో కొన్ని సమావేశాలలో తాను ప్రసంగించానని. ఈ సమావేశాలలో భారత్‌లోని పరిణామాల గురించి తెలుసుకోవాలన్న తాంధ వ్యక్తమయిందని ఆయన చెప్పారు.

భారత్‌లోని పరిణామాలను అమెరికా ప్రజలు ప్రస్తుతం హర్షిస్తున్నారని ఆయన అన్నారు.

చిన్న చిన్న దీవులలోగల ప్రభుత్వాలు కున్న హోదాను అండమాన్, నికోబార్ దీవుల కివ్వాలని భారత ప్రభుత్వం కోరుతున్నది ఈ న్యాయపరమైన హక్కును కాపాడుకుని అధికారాలు అభ్యర్థయాయని, దీనికోసం ప్రభుత్వం పోరాడుతుందని ఆయన చెప్పారు.

చేసిన అప్పు వడ్డీతోసహా తీర్చినా నిలవనీడ కోల్పోయిన పాలికాపు

సాలూరు తాలూకా వాయుదేవుల్లో భూస్వామి కిరాతకం

[విశాలాంధ్ర విలేకరి]

సాలూరు, మే 14

భూస్వామివద్ద చేసిన అప్పు వడ్డీతో సహా తీర్చినా కట్టి నీడలేకుండా పోయిన ఓ పాలికాపు దుర్భరపరిస్థితి యిక్కడి తెలియవచ్చింది.

సాలూరు తాలూకా వాయుదేవుల్ల గ్రామంలో గోడెల నిరక్షరుడు నాయుడు అనే భూస్వామివద్ద జాలిపాటి రాజారావు అనే హరిజనుడు సంవత్సరం క్రితం రు 200 తీసుకుని పాలికాపుగా చేరాడు. జీతం రు. 200 ముందుగానే తీసుకొన్నాడు వడ్డీతో సహా రు. 280 లు భూమికి చేసి తీర్చేశాడు.

భూస్వామి అతని యిలు పీకించి, తమపు ద్వారబంధంతో సహా తన్నించి తీసుకుపోయాడు. ఇంటి నుంచి మీ తం కట్టుబట్టను వెళ్ళగొట్టాడు.

దాదా పెద్ద కులపంచాయితీలో వున్న రాజారావు పూర్వపు ఉత్తర్వుకింద గిరిజనుల సహాయంతో చిన్నగుడిసెవేసుకొని నిర్జనపు అందులోవుంచి పెద్దవాళ్ళు దిట్టకింద కాపురం చేస్తున్నాడు. మాత్రంలో భూస్వామి తిరిగి దాడిచేశాడు. "బయట అన్యాయంగేస్తారా" అన్నదేమాత్రో ఆ హరిజనుడు పూడుకున్నాడు.

చంద్ర గ్రహణం

ఉజ్జయిని, మే 14

చంద్ర గ్రహణం సందర్భంగా నేడు క్షిప్రా నదిలో 60 వేల మంది కి పైగా స్నానాలు చేశారు.

యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా

ఎంప్లాయీస్ యూనియన్ ఎన్నికలు

ఎన్. టి. ఆర్ ప్యానెల్ విజయం

హైదరాబాద్, మే 14

యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ యూనియన్ ఎన్నికలలో ఎన్. టి. ఆర్ ప్యానెల్ విజయం సాధించింది.

ఈ ఎన్నికలలో ఎన్. టి. ఆర్ ప్యానెల్ కు చెందిన అభ్యర్థులు 1 నుండి 5 వరకు స్థానాలు పొందారు. ఎన్. టి. ఆర్ ప్యానెల్ కు చెందిన అభ్యర్థులు 1 నుండి 5 వరకు స్థానాలు పొందారు.

UPSC — Advt No. 20

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS:

1. One Dy Dir, Dte of Pulses Development, Lucknow, Agri & Irrig Min. *(Post temp, likely to continue).* Pay:

అభిప్రాయ భేదాలకు అతీతంగా వుండి దేశ పురోగతికి తోడ్పడండి

రాష్ట్రపతి జన్మదినోత్సవ సభలో ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 13

అభిప్రాయ భేదాలకు అతీతంగా వుండి నిర్మాణం చిన లక్ష్యం దిశగా దేశం సాగిపోయేందుకు తోడ్పడాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు యిక్కడ రాష్ట్రపతి శ్రీ వక్రుద్దీన్ అలీ అహ్మద్ 71 వ జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన సభలో అన్నారు.

జాతీయ సమైక్యత కొనసాగిస్తూ అవసరమైన రాష్ట్రపతి పదవి జన్మదిన ఉత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. కె. బారువా హోంశాఖ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా పాల్గొన్నారు.

సమైక్యతా భావానికి, మత పాడురహిత విధానానికి రాష్ట్రపతి చిహ్నమని ప్రధాని ప్రకటించారు.

శ్రీ అహ్మద్ తమ జీవితమంతా జాతీయ సమైక్యతకు దాసోహంగా ఉన్న రాష్ట్రపతి శ్రీ జెట్టి అన్నారు.

శ్రీ అహ్మద్ జాతీయ సమైక్యతకు చిహ్నమని శ్రీ బరువా ప్రకటించారు. శ్రీ అహ్మద్ అభివర్ణించగా ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యులరిజానికి రాష్ట్రపతి తమ జీవితాన్ని అంకితం చేశారని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

"రాష్ట్రపతి వ్యక్తిత్వంలో జాతి సమైక్యత పటిష్ఠత ప్రతిబింబిస్తున్నదని షేక్ అబ్దుల్లా అన్నారు.

తమ ప్రధాన ప్రసంగాన్ని ప్రధాని హిందీలో చేశారు. కాని దౌత్యవ్యవహారాలలో సౌకర్యార్థం సంక్షిప్తంగా ఇంగ్లీషులో మాట్లాడారు.

దేశంలో తమకు సమానావకాశాలు పున్నాయని ప్రజలు భావించినప్పుడే యితరులనట్ల పరిపాలనాన్ని ప్రకటిస్తానని తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రధాని అన్నారు.

వివిధ మతాలకు సమానత్వం వుండాలని మనం కోరుకొన్నట్లుగానే, సౌకర్యాలు లేనివంటి వారికి సమానత్వం కల్పించడం కూడా మిక్కిలి ప్రాధాన్యతగల అంశం. అందువల్ల మన పోరాటం మన కృషి మనదేశం కొరకే కాకుండా ప్రపంచంలో అవసరాలు లేని వారందరి కొరకే నని ప్రధాని అన్నారు.

"సాలిడారిటీ" అంటే

న్యూఢిల్లీ, మే 13

"నేషనల్ సాలిడారిటీ" (జాతీయ సమైక్యత) అనే ఇంగ్లీషు పదానికి పరైన హిందీ లేదా ఉర్దూ పదాన్ని తమకు అందజేయాల్సిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు యిక్కడి రాష్ట్రపతి శ్రీ వక్రుద్దీన్ అలీ అహ్మద్ 71 వ జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన సభలో పెద్దకైన కూర్చున్న జాతీయ నాయకులను కోరారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దేవకాంత్ బరువా హిందీ పదము "సమాపతి" అని షేక్ అబ్దుల్లా ఉర్దూపదం "భాయిఇత్తెహాద్" అని చెప్పారు.

జాతీయ సమైక్యత అనే పదంలో "ఐక్యత, కృషికిశ్చయం, సత్తువ" మిళితమై వున్నాయని ప్రధాని అన్నారు.

పరాన్ని నొక్కి చెపుతూ, దేశప్రజలు కాపు పీయమైన ఐక్యత, సంప్రీభావం కనబడుతున్నప్పటికీ అక్కడక్కడికొన్ని సందర్భాల్లో కల్లోలాలు అభిప్రాయభేదాలు తలెత్తుతున్నాయనీ, యిటువంటి అవిద్యాలు తొలగించి బలపరచి అనే అన్నారు.

జాతీయ సమైక్యతా దినంగా పాటించ

సమైక్యతా విచ్ఛిన్నకుల పట్ల అప్రమత్తత: ముఖ్యమంత్రి

ప్రభృతుల ఉద్ఘాటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మే 13

దేశ ప్రజలను చీల్చి సమైక్యతను విచ్ఛిన్నం చేయాలని మతోన్మాద శక్తులు పన్నాగాలు పన్నుతున్న ఈ సమయంలో దేశ సమైక్యతను కాపాడేందుకు ఐక్యతకు అడ్డుగా అడ్డువున్నవారికి కృషి చేయాలనీ, ఆయన కోరారు. అలాంటి కమిటీలు అన్ని రాష్ట్రాల స్థాయిల్లోను ఏర్పరిచాలని ఆయన సూచించారు.

విద్యార్థులకు చిన్నప్పటినుండి వారివారి పాఠ్యపుస్తకాలను జాతీయ సమైక్యతను పెంపొందించే విధంగా రూపొందించాలని ఆయన అన్నారు.

వివిధ ప్రాంతాలప్రజలలోని అసమానతను ఆర్థిక వెనుకబాటుతనాన్ని అతనాగా తీసుకొన్న కొన్ని పక్షాలు జాతీయ సమైక్యతకు "వేడుపురగులు" ఏర్పడి ప్రజాస్వామ్యానికి తెస్తున్న ముప్పును కలిపెట్టి వాటికి పాలు లేకుండా చేయాలని ఆయన పక్షిస్తారు. మతోన్మాదశక్తుల చీకటిపర్యవసాలవల్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఆయన హెచ్చరించారు.

మన రాష్ట్రంలో ఇదు ప్రాంతాల ప్రజల మధ్యనున్న ఆర్థిక వ్యత్యాసాలకు తోడు అనేక కారణాలవల్ల ప్రత్యేక ఉద్యమాలేర్పడ్డాయని శ్రీ కృష్ణారావు అన్నారు.

ఎడిటర్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ విర మాచినేని వెంకటనారాయణ మాట్లాడుతూ దేశంలో ఇప్పుడు సుస్థిరత ఏర్పడిందన్నారు.

సీపీఆర్ సంపాదకులు శ్రీ అబిడీ అలీ ఖాన్ ప్రసంగించారు.

ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ రావు పాహెల్ కృష్ణస్వామి వందన సమర్పణ చేశారు.

రాష్ట్రపతి సమైక్యతపు చిహ్నం

రాష్ట్రపతి 71 వ జన్మదినోత్సవం సందర్భంగా బెంగుళూరులో జరిగిన జాతీయ సమైక్యత కార్యక్రమ గవర్నర్ శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ మాట్లాడుతూ రాష్ట్రపతి శ్రీ వక్రుద్దీన్ అలీ అహ్మద్ సమైక్యతకు చిహ్నమని పేర్కొన్నారు.

పుదుచ్చేరిలో జాతీయ సమైక్యతా దినం

రాష్ట్రపతి శ్రీ వక్రుద్దీన్ అలీ అహ్మద్ 71వ జన్మదినోత్సవం సందర్భంగా ఇక్కడి జాతీయ సమైక్యతాసభ జరిగింది.

గవర్నర్ శ్రీ జెడ్.ఎన్. సభకు అధ్యక్షత వహించారు. సభలో పి. పి. బ నాయుడు డాక్టర్ ఎన్. రంగనాథన్ మేయర్ ఇ. గేబిట్టు ప్రాంతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వెంకట సుబ్బారెడ్డి తదితరులు ప్రసంగించారు.

జూన్‌లో 2.85 లక్షల టన్నుల పంచదార

న్యూఢిల్లీ, మే 13

1976 జూన్‌కు పంపిణీచేసే 2.80 లక్షల టన్నుల పంచదారను విడుదల చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది.

ఇందులో 2.05 లక్షల టన్నుల లెవీ పంచదార, 0.80 లక్షల టన్నుల నిర్బంధ మార్కెట్‌లో అమ్మే పంచదార వుంటుంది.

కేరళ సిండికేట్ నిర్ణయం పట్ల ఎ.ఐ.సి.సి. హర్షం

న్యూఢిల్లీ, మే 13

కేరళలోని సిండికేట్, కాంగ్రెసులో విలీనం కావాలని యిటీవల తీసుకున్న నిర్ణయంపట్ల ఏ. ఐ. సి. సి. హర్షం ప్రకటించింది.

"ఇతర మిత్రులు కూడా యిదే సంప్రదాయ అనుసరించాలన్న" అభిప్రాయాన్ని అది వ్యక్తంచేసింది.

ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వి. రాజు, కేరళ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎ. కె. ఆంటోనీ, రాష్ట్ర హోం మంత్రి శ్రీ కె. కరుణాకరన్‌లు సిండికేట్ ఒక సంయుక్త ప్రకటనలో కేరళ సిండికేట్ నిర్ణయంపట్ల హర్షం వ్యక్తం చేశారు.

శ్రీయుతులు ఆంథోనీ, కరుణాకరన్‌లు విన్న ప్రధాని శ్రీమతి గాంధీని, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువాలను కలుసుకుని ఈ విషయాన్ని చర్చించారు.

కొన్ని సహజాత్రి (కేరళ) ఢిల్లీ సమావేశంలో కేరళలో కాంగ్రెసువారి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా పనిచేయడానికి మార్గదర్శక సూత్రాలను రూపొందించడానికి తీసుకొన్న నిర్ణయాన్ని ఏ. ఐ. సి. సి. ప్రతినిధి సహాయంతో అమలు పరచడం జరుగుతుంది.

కేరళలోని పార్టీ విస్తరణ సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వుండవలసిందిగా శ్రీ వి. వి. రాజును శ్రీ బరువా కోరారు.

సింటికెట్ బ్యాంకుచే వ్యాపారస్తుల వారోత్సవం

ఈనెల 17 నుండి

ముంబాయి, మే 11

బ్యాంకులో వినియోగదారు ఉద్యమంలో ప్రధాన పాత్ర వహిస్తున్న వ్యాపారస్తుల గౌరవార్థం సిండికేట్ బ్యాంకు ఈనెల 17 నుండి 21 వరకు "వ్యాపారస్తుల వారోత్సవం" జరుపనున్నది.

ఈ సందర్భంగా వారికి ప్రత్యేక సౌకర్యాలను, సర్వీసులను కల్పించడం జరుగుతుంది.

ఈ వారంలో వ్యాపారస్తులు ప్రారంభించిన డిపాజిట్ అకౌంట్లకు సంబంధించి ఈ బ్యాంకు "అక్కౌంట్ టీస్" ను కూడా నిర్వహిస్తుంది.

పారిశ్రామికాభివృద్ధికి జాతీయ విధానం

న్యూఢిల్లీ, మే 13

పారిశ్రామికాభివృద్ధికై ఒక సమగ్ర జాతీయ విధానాన్ని రూపొందించేందుకు వుద్దేశించిన ఒక కమిషన్‌ను ఏర్పాటుచేయాల్సిందిగా పారిశ్రామికవేత్తల స్థాయీ కమిటీ సిఫార్సు చేసింది.

ఈ కమిటీని పారిశ్రామిక, వాణిజ్య వరకు రాష్ట్ర మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసింది.

ఈ కమిటీ జరపిన తర్పులు నిన్న ముగిశాయి.

జాతీయ కమిషన్ సమగ్ర పారిశ్రామికాభివృద్ధికై వనరులు కేటాయింపుకు సంబంధించి సిఫార్సు చేయడమేగాక మార్గదర్శక సూత్రాలను రూపొందించగలదని కమిటీ అభిప్రాయపడింది.

యువ పారిశ్రామిక వేత్తలకు ప్రస్తుతమున్న సంప్రదింపుల ఏర్పాట్లు తగినంతగా లేవని భావించింది.

ఈ సందర్భంగా సమావేశానికి అధ్యక్షత వహించిన యువ పారిశ్రామిక వేత్తల జాతీయ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ చక్రధరి అగర్వాల్ మాట్లాడుతూ, రాష్ట్ర లేదా జిల్లాస్థాయి కార్పొరేషనులు, సమర్థవంతమైన అన్ని స్థాయిల్లో మార్కెటింగ్ సంస్థలను నెలకొల్పాలని స్థాయీ కమిటీ సిఫార్సుచేసిందని పేర్కొన్నారు.

దేశంలోను, విదేశాలలోను తమ సరుకులను ఉత్పత్తులను మార్కెట్ చేయడానికిగాను చిన్న ఉత్పత్తిదారుల కన్సార్టియం లను ఏర్పరచడం జరిగినా, ఆర్థిక, ఇతర ప్రోత్సాహకాలను కల్పించి ప్రోత్సహించాలని, చిన్నపరిశ్రమ సమగ్రంగా, త్వరితగతిన అభివృద్ధి చెందడానికి వీలుగా నిర్వహణశాస్త్ర, మార్కెట్ చేయడానికి సంబంధించిన సాంకేతిక విషయాల్లోను శిక్షణ అత్యంతావశ్యకమని కమిటీ అభిప్రాయపడింది.

పారిశ్రామిక వేత్తలకు శిక్షణ గరపడానికి సమగ్ర కార్యక్రమాన్ని వత్వరం చేపట్టాలని, బహుళ సంస్థలకు తుదిదశగా సహాయం అందింది. వాటి సమస్యలకు శిక్షణా సౌకర్యాలను కల్పించడానికి ప్రోత్సహించాలని ఈ సమావేశం భావిస్తున్నదని శ్రీ అగర్వాల్ పేర్కొన్నారు.

ఢిల్లీలో ఇళ్ళ నిర్మాణానికి రు. 8 కోట్లు

న్యూఢిల్లీ, మే 13

ఢిల్లీలో మురికివాడల నిర్మూలన కార్యక్రమంలో గుడిసెలు కోల్పోయినవారికి ఇళ్ల కట్టుకునేందుకు రు. 2 కోట్లు మొత్తం అప్పులరూపంలో అందచేయడానికి వంతాబ్ సెహరీ బ్యాంక్ నిర్ణయించింది.

ఈ సహకారంద్వారా 5,700 మంది మురికివాడ నివాసులకు ప్రయోజనం చేకూరుతుంది.

బక్కొక్కరు ఇంటి నిర్మాణానికి దాదాపు రు. 3,500 అప్పు యిస్తారు.

వార్షిక అదాయం రు. 3 వేలకుమించని వారికి మాత్రమే ఈ సహకారం అప్పు యిస్తారు.

10 శాతం వడ్డీతో పదేళ్ళలోగా అప్పు మొత్తం తిరిగి చెల్లించాలి.

కృష్ణాజిల్లాలో 200 గ్రామాల్లో కూలిరేట్ల పెంపు ఉద్యమం

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు

(విశాలాంధ్ర విలేకరి)

మైలవరం, మే 13

కూలిరేట్లు హెచ్చించుకై రెండు వందల గ్రామాలలో ఉద్యమాన్ని ప్రారంభించాలని కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ మహాసభ పిలుపు ఇచ్చింది.

మెట్ట ప్రాంతాలలో రు. 4 నుండి రు. 7, డెల్టా ప్రాంతాలలో రు. 7 నుండి రు. 10 యిచ్చాలని మహాసభ ఒక తీర్మానంలో కోరింది. ఈ కోర్కెల ఆమోదానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వ్యవసాయ కార్మికుల అందరిలో సమైక్య ఉద్యమాన్ని నిర్వహించాలని మహాసభ పిలుపు యిచ్చింది.

శ్రీ కె. యస్. ఆర్. ఆంజనేయశాస్త్రి వ్యవసాయ కార్మిక సంఘ అందాను ప్రదర్శించారు.

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ బోడపాటి దేవసుందరరావు కార్యదర్శివర్గ నివేదికను ప్రవేశపెట్టారు. 50 వేల సభ్యత్వంగల యీసంఘం కూలిరేట్లు పెంచుకై 20 వేలమందిని పంపి వంద గ్రామాలలో కూలిరేట్లు పెంచుకై సమ్మెలు, రాస్తారాలు జరిపి కూలిరేట్లను పెంచుకొనగలిగామన్నారు. సంఘం నిర్వహించిన మిరపలు భూమి ఆక్రమణ భూముల ఆక్రమణ ఉద్యమాలలో పనిచేసినందివల్లనూ అన్నారు ఆర్థిక కార్యక్రమం అమలు కోరుతూ ఇటీవల ఐదు వందల గ్రామాలలో పాదయాత్ర జరిపామన్నారు.

శ్రీ ఆర్ సనియాత్రి ముగింపు ఉపన్యాసమిస్తూ అంతర్జాతీయ, జాతీయ పరిస్థితిని వివరించారు. వ్యవసాయ కార్మికులు మానవ సరిణామాలను అర్థం చేసుకొని యితర వర్గాల మిత్రులను పిలవడానికి కూడా కలపుకు రావాలని కోరారు.

ఆర్థిక కార్యక్రమం అమలుకు ఉద్యమాలను నిర్వహించాలని పిలుపు యిచ్చారు.

జిల్లా వ్యవసాయ కాంగ్రెసు నాయకులు శ్రీ కోటాటి సూర్యప్రకాశరావు స్వయంగా పాల్గొని సందేశాన్ని ఇచ్చారు. జిల్లా మహిళా సంఘ నాయకురాలు శ్రీమతి జె. లక్ష్మీసుందరమ్మ సందేశాన్ని అందించారు. గుంటూరుజిల్లా వ్యవసాయకార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ బోడు కృష్ణానందం, ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ పాపర్తి సుబ్బారావు పంపిన సందేశాలు పంపారు.

మహాసభ సూచన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నది అధ్యక్షులుగా శ్రీ కాటమూరి దేవసుందరరావు ఉపాధ్యక్షులుగా శ్రీ జల్లి సుబ్బారావు శ్రీ ఎ. జగన్నాథరావు, శ్రీ పి. కృష్ణయ్యాత్రి, కార్యదర్శిగా శ్రీ బోడపాటి దేవసుందరం, సహాయ కార్యదర్శులుగా శ్రీ అట్టూరి సీతారామయ్య, శ్రీ సిహెచ్ కోటేశ్వరరావు, శ్రీ జల్లి సర్వారి, కోశాధికారిగా శ్రీ పి. నాగేశ్వరరావు ఎన్నికయ్యారు.

ప్రదర్శన

మహాసభ ముగింపు సందర్భంగా ప్రదర్శన జరిగింది. ఎర్రజెండాలు చుట్టుపక్కల గ్రామాల పేదలు ప్రదర్శనలో పాల్గొన్నారు. జారీవర్షం తుపానుతో జరిగిన జరిగిన జనసభకు తరలిపోయారు. వర్షం నిలిచినప్పుడు జాతీయండి ప్రతినిధులు, పేదలు ప్రదర్శనలో పాల్గొన్నారు.

ఆశాజనకంగా ముగిసిన భారత్ పాక్‌ల రెండవరోజు చర్చలు

ఇస్లామాబాద్, మే 13

భారత - పాక్‌ల మధ్య జరుగుతున్న రెండవరోజు చర్చలు నేడు ఆశాజనకంగా ముగిశాయి.

చర్చలు రేపు ముగుస్తాయని భారత ప్రతినిధివర్గం ఢిల్లీ బయలుదేరే ముందు ఒక సంయుక్త ప్రకటన వెలువడుతుందనే ప్రకటనతో నేటి సమావేశం ముగిసింది.

"చాలా సంతృప్తికరంగా ముగిసాయని చెప్పబడుతున్న ఈ చర్చలు అనంతరం లాంఛనప్రాయంగా ఒప్పందాలపై సంతకాలు జరిగే కార్యక్రమం ఏదీ వుండదు. కాని ఈ సంయుక్త ప్రకటనలో దౌత్య సంబంధాలతోసహా రద్దయిన పైరూపిక సంబంధాలపై సూత్రప్రాయంగా నిర్ణయాన్ని పేర్కొనవచ్చు.

జయప్రకాశ్ వైద్య పరికరాలకు రు. 90 వేలు

ప్రధాని సహాయనిధి నుండి

న్యూఢిల్లీ, మే 13

జయప్రకాశ్ నారాయణ్‌కు రక్తక్షయకరక రాలు కొనుగోలు చేయుటకు ప్రధానిసహాయ నిధినుండి రు. 90 వేలు విలువను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఇచ్చారు.

జయప్రకాశ్ చికిత్స పొందుతున్న జెపీ హాస్పిటల్లో ఈ పరికరాలు ఇప్పటికే అమర్చటం జరిగింది.

రెవెన్యూ బోర్డు రద్దు?

హైదరాబాద్, మే 13

రెవెన్యూ బోర్డును రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడిక్కడివర్గాల నియం తెలియవచ్చింది.

రాష్ట్ర కాంగ్రెస్ సభలో కమ్యూనిస్టు సభ్యులు, ఇతర సభ్యులు పలు సార్లు రెవెన్యూ బోర్డు బహిష్కరణ లాంటి పనులు చేయాలని నిర్ణయించడం జరిగింది. రెవెన్యూ బోర్డు రద్దును ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆంగీకరించడం జరిగింది.

వర్తమానంగా రెవెన్యూ బోర్డు నిర్వహణను పరిశీలించి, ప్రత్యామ్నాయ పరిపాలన ఏర్పాట్లను సూచించుటకుగాను ప్రభుత్వం రిటైర్డు సభ్యులు శ్రీ కైలాస్‌ను ఏకసభ్య కమిటీగా నియమించింది.

శ్రీ కైలాస్ మూడు ప్రత్యామ్నాయ మార్గాలను సూచించినట్లు తెలుస్తున్నది.

(1) రాష్ట్రాన్ని బదులేక ఆరు మండలాలుగా విభజించి, మండలాలకు కమిషనర్లను నియమించడం. (2) విస్తృత స్థాయిలో సమీక్షకులుగానే రెవెన్యూ బోర్డు నిర్వహణకొస్తున్న సమస్యలు ప్రత్యేక రాష్ట్రస్థాయి బాధలను ఏర్పాటు చేయడం, (3) సమస్యని ప్రాధాన్యతబట్టి రాష్ట్రస్థాయి బాధలకు కొన్నిటిని మండలాల కమిషనర్లకు కొన్నిటిని అప్పగించడం సూచన చేయబడింది.

అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లను గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. వారంలోపల ఆ నిర్ణయం తీసుకోవచ్చు.

చలన చిత్రాల్లో అసభ్యకర దృశ్యాలు అనుమతించబడలేదు

శ్రీ వి.సి. శుక్లా వివరణ

బొంబాయి, మే 13

చలనచిత్రాల్లో వస్తున్న హింస క్రూరత్వం పెక్కుసు వర్ణించిందన అసభ్యకరమైన దృశ్యాలను తొలగించే విషయంలో ప్రభుత్వం అత్యంతమైన నిర్ణయం తీసుకున్నదని కేంద్ర రెడియో సమాచారశాఖ మంత్రి శ్రీ వి. సి. శుక్లా నేడిక్కడ చెప్పారు.

ఈ విషయాలపై ఎటువంటి మినహాయింపులు పుండవని తెలియాయి, దక్షిణ ప్రాంతాల చలనచిత్ర నిర్మాతల సమావేశంలో మాట్లాడుతూ ఆయన పై విషయం చెప్పారు.

రానున్న కాలంలో నిర్మించే చిత్రాల్లో అటువంటి దృశ్యాలను తొలగించేందుకు సినిమా నిర్మాతలు స్వచ్ఛందంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు.

సహజ ఎరువులపట్ల రైతుల సమాకారం

కలకత్తా, మే 13

సహజ ఎరువుల సమగ్రాభివృద్ధి కార్యక్రమం అమలులో రైతులు తిరిగి సహజ ఎరువుల వాడకంపట్ల మక్కువ చూపుతున్నట్లు అధికార సమాచారం తెలియ జేస్తున్నది.

గ్రామీణ వెనుకబడిన ప్రాంతాల్లో రసాయన ఎరువుల సమగ్రాభివృద్ధి కార్యక్రమం అమలులో రైతులు తిరిగి సహజ ఎరువుల వాడకంపట్ల మక్కువ చూపుతున్నట్లు అధికార సమాచారం తెలియ జేస్తున్నది.

గ్రామీణ వెనుకబడిన ప్రాంతాల్లో రసాయన ఎరువుల సమగ్రాభివృద్ధి కార్యక్రమం అమలులో రైతులు తిరిగి సహజ ఎరువుల వినియోగానికి ప్రాధాన్యతనిస్తున్నారని తెలుస్తున్నది.

మహబూబ్‌నగర్, నల్గొండ, మెదక్, శ్రీకాకుళం, కరీంనగర్, కడప, వరంగల్ జిల్లాల్లో పాదయాత్ర దళాలకు గొప్ప ఆదరణ

నాగర్‌కర్నూల్, మే 14

మహబూబ్‌నగర్ జిల్లా నాగర్‌కర్నూల్ తాలూకాలో పాదయాత్ర కార్యక్రమం రెండవ పట్టంలో నాయకత్వం వహించిన కమ్యూనిస్టు పార్టీ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ గిరిప్రసాద్ యీనెల 10 న బిజ్జనపల్లి నాగనాలె, జనస్టాండ్‌లో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ లింగారెడ్డి, ఊరట తాలూకాల నాయకులతో పాటు 500 మంది ప్రజలు దన్ను నాయిద్యాలతో వచ్చి ఘనమైన స్వాగతం చెప్పారు.

గ్రామ విధుల్లో పూలేగింపు జరిగింది హరిజనవాడ, యితర పేద ప్రజలు నివసించే ప్రాంతాలు సందర్శించారు. ఆ తర్వాత జరిగిన జహిరంగసభలో శ్రీ గిరి ప్రసాద్ పాదయాత్ర కార్యక్రమం ఉద్దేశాలను వివరించారు.

అనంతరం 300 మందితో ముంగరూడు గ్రామం సందర్శించి, అక్కడి నుండి పెద్ద గొండ వెళ్ళారు. అక్కడి 1000 మంది దన్నులు, మేళ, తాళాలతో పూలేగింపు అనంతరం స్థానిక పార్టీ కార్యకర్తల సమక్షంలో శ్రీ నర్సింహ అధ్యక్షతన 2 వేల మందితో జహిరంగ సభ జరిగింది. శ్రీ లింగారెడ్డి పాదయాత్ర ఉద్దేశాలు వివరించారు.

చిన్నామా బదిలీలపై

శ్రీ గిరి ప్రసాద్ తీవ్ర నిరసన

సభలో శ్రీ గిరిప్రసాద్ ప్రసంగిస్తూ, భూసంస్కరణల అమలులో ఎక్కడికక్కడ పేద రైతులకు గాక, భూస్వాములకు లబ్ధి చేకూర్చడమే గాక, భూస్వాములకు పట్టాలు తీవ్ర నిరసన ప్రకటించారు. ఇది పేద ప్రజలకు తీరని అన్యాయం కలిగిస్తుందని భూస్వాములను తృప్తి పరచే చర్యలు తప్ప పేద కాదని అన్నారు.

రైతు, వ్యవసాయకార్మిక, వామపక్ష కార్మిక సమైక్య పోరాటాలే సమస్యను పరిష్కరిస్తాయని అన్నారు.

దేవరకొండ తాలూకాలో 140 గ్రామాల్లో పాదయాత్ర

దేవరకొండ తాలూకాలో పాదయాత్ర కార్యక్రమం సందర్భంగా 6 మండలాల 200 మంది కార్యకర్తలు మొత్తం యిప్పటికి 140 గ్రామాల్లో పర్యటించారు.

అనేక గ్రామాల్లో ఇళ్ళ వసతి పరిష్కారం కాలేదు. బంజరు భూములకు పట్టాలు యిచ్చే కార్యక్రమం అంతంత మాత్రంగానే వుంది వ్యవసాయ కార్మికుల వేతనాలు పెంచలేదు, ఏమైనా యీ పాదయాత్ర కార్యక్రమం మాత్రం పేద, మధ్యతరగతి ప్రజల దేశంలో కొత్త ఆశలు రేకెత్తించింది.

దేవరకొండ ఫిర్కా

తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి పట్టాబి శ్రీ కృష్ణారెడ్డి, శ్రీ ఎం. వెంకట్ రెడ్డిల నాయకత్వాన 40 మంది కార్యకర్తలతో పడ్డమడుగు నుండి ఉదయం 9 గం దేవరకొండ ఫిర్కా దళం పాదయాత్ర ప్రారంభించింది. జిల్లా కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ వి. రామకర్త యీ కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు.

మల్లేపల్లి ఫిర్కా

జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి, ఇనప నిల్యుంగు శ్రీ రామకర్త నాయకత్వాన గత నెల 25 నుండి పాల్గొనబడ్డ గ్రామాలనుండి 40 మంది కార్యకర్తలతో పాదయాత్ర ప్రారంభించిన దళం వారం రోజుల్లో 130 కిలోమీటర్లు ప్రయాణంచేసి 35 గ్రామాలు సర్వటించింది

చిల్కమర్రి గ్రామంలో దళానికి 200 మందితో ఘనమైన స్వాగతం అభించింది. 500 మందితో జరిగిన జహిరంగసభలో శ్రీ రామకర్త పాదయాత్ర ప్రాముఖ్యతను వివరించారు. యిక్కడి వ్యవసాయ కార్మికుల కనీస వేతనం, హరిజనుల యిళ్ళ స్థలాలు పట్టాలు అభించలేదు

తర్వాత దళం మూసలపల్లి మీదుగా గుడిపల్లి వెళ్ళింది. అక్కడ 300 మందితో పూలేగింపు, 700 మందితో జహిరంగసభ జరిగాయి. అనంతరం గణపవరంలో కూడా పూలేగింపు, జహిరంగసభ జరిగాయి.

దళం ఫిర్కాపల్లి చేరుకునే సరికి వేతనం పెంచాలని ఆందోళన చేస్తున్న వ్యవసాయ కార్మికులు ఎంతో ఉత్సాహంతో దళానికి స్వాగతంపలికి పూలేగింపు జరిపారు. అనంతరం జరిగిన సభలో కరెంటు, కోలింగ్‌దాపులు, రోస్టు పాక్యాలు లేవని వాటి విన్నవించారు.

తర్వాత గన్‌పల్లికి చేరగానే దన్నులతో పూలేగింపు 500 మందితో జహిరంగసభ జరిగింది. పల్లెపహాడ్‌లో మిట్టపల్లి మధ్యాహ్నం డెన్సు నాయిద్యాలతో పూలేగింపు జరిపారు. ఆ తర్వాత మండుటెండలో దళం అమ్మీడుదిండి చేరుకుంది. అక్కడి కూడా పూలేగింపు జరిగింది.

అనంతరం 500 మంది దన్నునాయిద్యాలతో చేపూరులో దళానికి స్వాగతం చెప్పారు. 2 వేల మందితో జహిరంగసభ జరిగింది. ఈదళం మొత్తంగ్రామం చేరుకోగానే ఘన స్వాగతం దెప్పి పూలేగింపు జరిపారు. మొత్తం మండుటెండలో సభ జరిగింది.

కొత్తపేటపురం సభకు 2 వేల మంది, బొల్లారం సభకు 500 మంది, కోటపోరు సభలో మెయ్యిమంది, వెంకటాపురం సభలో 2 వేల మంది పిట్టలగూడెం సభలో 700 మంది లెదెల్లి సభలో 500 మంది, పోల్కంపల్లి, గానుగపల్లి గ్రామాల సభల్లో 2 వేల మంది పాల్గొన్నారు. దళం యింకా మహ్మదాపురం, పెద్దాపురం, గిల్లమల్లపల్లి తుమ్మలపల్లి గ్రామాలు పర్యటించింది.

మెదక్ జిల్లాలో

రామ్సు కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ నల్లమాస గిరిప్రసాద్, జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ ఎస్ పీతర్ రెడ్డి తదితరుల నాయకత్వాన యీనెల 8న కొడపల్లి నుండి పాదయాత్ర ప్రారంభించబడింది.

5 వేలమందితో సభ

ఈ సందర్భంగా చుట్టు ప్రక్కల గ్రామాల నుండి పేదప్రజలు, వ్యవసాయ కార్మికులు, రైతాంగం పారిజనులు దన్నునాయిద్యాలతో వచ్చారు. ఎర్రగా అలంకరించిన రథంమీద శ్రీయుతులు గిరిప్రసాద్, కపరెడ్డి, తదితరులను పూలమాలాంకృతుల్ని చేసి గొప్ప పూలేగింపు జరిపారు.

అనంతరం ఉన్నత పాఠశాల మైదానంలో శ్రీ సి. ఆర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జహిరంగసభలో 5 వేల మంది ప్రజలు పాల్గొన్నారు.

సభలో శ్రీయుతులు గిరిప్రసాద్, సి. పీతర్ రెడ్డి, కె. దేవరాజ్ తదితరులు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు, సూచన ఆర్థిక రాజకీయ అంశాలపై ప్రసంగించారు.

శ్రీ ఎస్. ఈశ్వరరెడ్డి, యువజన నాయకులు శ్రీ సుదాకర్, విద్యార్థి ఫెడరేషన్ నాయకులు శ్రీ ప్రభాకర్ నాయకత్వాన యీ నెల 7 న పాదయాత్రా దళం బయలుదేరింది.

ఈ దళం 9 వ తేదీ వరకు చెన్నముక్కలపల్లి, చుక్కలపల్లి, కొత్తపేట, దుంపలగట్టు, తత్తూరు, తుమ్మలపల్లి, మిడుతూరు, వన్నూరు, ఏజూరు, వాటి పరిసర గ్రామాల్లో పర్యటించింది.

గ్రామ గ్రామాన దళానికి అపూర్వ స్వాగతం అభించింది. ఎలి పల్లెలో పేద ప్రజలు ఉత్సాహంతో కదిలి గ్రామ సమావేశాలకు హాజరయ్యారు.

కడప జిల్లాకాలో మొత్తం 32 పల్లెల్లో యీ దళం ప్రచారం సాగించింది.

ఘనపురం బ్లాకులో

వరంగల్ జిల్లా ఘనపురం బ్లాకులో పి. జాటిరాయిలి, పెద్దపెండ్యాల, చిన్నపెండ్యాల రాజవరం, చిల్పూరు, పూల్లపురం, వెంకటాద్రిపేట గ్రామాలలో పాదయాత్ర జరిపింది.

బ్లాకు కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె. రాజమల్లు, కార్యవర్గ సభ్యులు శ్రీ వెంకటేశ్వర్లు, శ్రీ అన్నెపు దుర్గయ్య యీ దళానికి నాయకత్వం వహించారు.

భూస్వాముల గూండాగిరి

ఈ పాదయాత్రా దళం గ్రామంలో భూస్వాములు యీనెల 6 న కేతంపల్లి గ్రామం చేరగా భూస్వాములు కిరాయి గూండాలతో వచ్చి దళంపైనికి కొట్టారు.

శ్రీయుతులు వెంకటయ్య, యాదగిరిలకు తలపై గాయాలు తగిలాయి. ఘనపురం పోలీసు సబ్ ఇన్స్పెక్టరుకు రిప

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
(50) ఫారం S. T. U.
స్కీము నెం. 227/76

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు 1964 యొక్క 315 వ రూలు)

సమర్థవంతమైన, యుక్తమైన లాభసాటియైన, సక్రమమైన పద్ధతులలో సమన్వయాత్మకమైన రోడ్డు రవాణా సర్వీసు కలుగజేసే ప్రయోజనం దృష్ట్యా ప్రజా ప్రయోజనాలకు అవసరమైనట్లుగా ఈ క్రింది షెడ్యూలు I లో తెలియజేయబడిన ఎరియా/రూటులకు సంబంధించిన రోడ్ ట్రాన్స్‌పోర్టు సర్వీసును ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నడిపి నిర్వహించాలని రాష్ట్ర రవాణాసంస్థ అభిప్రాయపడుతున్నది.

షెడ్యూలు II క్రింద తెలియజేయబడినట్లుగా ఇందు నిమిత్తం రాష్ట్ర రవాణాసంస్థ ఒక పథకాన్ని తయారు చేసినది. ప్రజలకు తెలియజేసేందుకు వీలుగా 1939 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 68-సి లో కోరినట్లుగా ఈ పథకాన్ని ఈ క్రింద తెలియజేస్తున్నాం.

షెడ్యూలు I

1. సంకల్పించిన స్కీముకు సంబంధించిన ఎరియా లేక రూటు. (ఎ) చిత్తూరు - పరకశంగల (బి) చిత్తూరు - తుమ్మసంద్రాపాలెం

షెడ్యూలు II

1. రూటు (జయలుదేడు కేంద్రం మరియు పెట్రోలు సప్లయిగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవు). (ఎ) చిత్తూరు - కరకశంపల్లి వయా అనగామల్లి, కవిపాకం (13 కి. మీ.) (బి) చిత్తూరు - తుమ్మలవారిపల్లి వయా సంజీవపురం, అగరాంపల్లి, వంకంగేటు యర్రావల్లి (25 కి. మీ.)
2. ఏరియా (జయలుదేడు కేంద్రాలు, మరియు పెట్రోలు, మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవుతో రూట్లుయొక్క పేర్లు) —
3. పట్టణసర్వీసా లేక మొఫిసిల్ సర్వీసా లేక రెండూనా. మొఫిసిల్ సర్వీస్ - స్టేజి కారేజి.
4. పూర్తిగా లేదా పాక్షికంగాగాని లేదా ఇతరత్రా ఇతరవ్యక్తులు గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణాసంస్థ ప్రతి రూటులోను నడపవలసిన గరిష్ట మరియు కనిష్ట వాహనముల సంఖ్య. దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొన బడినదిమినహా ఉద్దేశింపబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూట్లలో స్టేజి కారేజి సర్వీసులు కలిగి వున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో పూర్తి మినహాయింపులతో దిగువ తెలియపర్చబడిన బస్సులు నడుపుటకు ఉద్దేశింపబడినవి.
   (ఎ) గరిష్ట సంఖ్య — 2
   (బి) కనిష్ట సంఖ్య — 1
   (సి) టైపు — సెలూన్
   (డి) కెపాసిటి — 44 - 60 సీటింగ్ కెపాసిటి
5. పూర్తిగా లేదా పాక్షికంగాగాని లేదా ఇతరత్రా ఇతర వ్యక్తులు గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణాసంస్థ ప్రతి రూటులోను నడుపవలసిన గరిష్ట మరియు కనిష్ట ట్రిప్పుల సంఖ్య. దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొన బడినది మినహా ఉద్దేశింపబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూట్లలో స్టేజి కారేజి సర్వీసులు కలిగి వున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో స్టేజి కారేజి సర్వీసులు కలిగివున్న ఇతర వ్యక్తుల పూర్తి మినహాయింపులతో దిగువ తెలియపర్చబడిన రౌండ్ ట్రిప్పులు నడుపుటకు సంకల్పింపబడినది.

	(ఎ) రూటు	(బి) రూటు
గరిష్ట సంఖ్య :	10	6
కనిష్ట సంఖ్య :	5	3

6. ప్రత్యేక సందర్భాలలో నడుపబోవునట్టి పిలిగ్రిమ్ సర్వీసులతో విర్వహించుటకు కావలసిన మొత్తం సంఖ్యలో సంకల్పించిన బడిన వాహనాల సంఖ్య. ప్రాంతంలో షెడ్యూలు సర్వీసులతో నిర్వహించుటకు కావలసిన మొత్తం సంఖ్యలో 12½% రిజర్వుగా ఉంచబడును.
7. వాహనాలకు హౌసింగ్, నిర్వహణ, మరియు మరమ్మత్తులకు చేయబడిన ఏర్పాట్లు. ప్రస్తుతం ఉన్న మరియు ఉద్దేశింపబడిన ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. డిపోల హౌసింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మత్తు సౌకర్యాలను సమకూరుస్తాయి.
8. ప్రయాణీకుల సౌకర్యానికి, హాల్ట్ సౌకర్యానికి చేయబడిన ఏర్పాట్లు. ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాలవద్ద బస్ స్టేషనులు మరియు దారిపక్కన షెల్టర్లు నిర్మించాలని సంకల్పించబడినది. దీనికి అనుగుణంగా చేసిన కాలంలో ముఖ్యమైన ప్రదేశాలలో మంచినీటి సౌకర్యాల ఏర్పాటు చేయటానికి సంకల్పించబడినది.
9. రూటులో సర్వీసులకు సంబంధించిన స్టైండేజీలు ప్రతి బస ప్రదర్శించ సంకల్పించిన స్టాండులు మరియు హోల్టింగులకు చేయబడిన ఏర్పాట్లు. బస్ స్టేషనులు నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన ట్రాఫిక్ కేంద్రాల వద్ద పైసు టేబుల్ బోర్డులు ప్రదర్శించబడినవి.
10. ప్రయాణీకులు అదనంగా సామగ్రిని తీసుకు వెళ్ళడానికి అనుమతించాలని సంకల్పించబడినదా? ప్రయాణీకులకు మరియు వారి వ్యక్తిగత లగేజికి అదనంగా వార్తాపత్రికల పార్సిళ్లు, వ్యక్తులు వెంటనూ పార్సిళ్లు, మరియు పోస్టులు మెయిలు సంచులు అనుమతించబడినవి.
11. రాష్ట్ర రవాణా సంస్థ సమర్పించాలని అభిలషించే ఏ ఇతర సమాచారమైనా —

ముషీరాబాదు
హైదరాబాదు. 20
తే 20-4-1976.

(సం.) అజిత్‌సింగ్
హోదా : జనరల్ మేనేజర్
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
(రాష్ట్ర రవాణా సంస్థ)

నోటు : స్కీము ఈ దిగువ వాటికి వర్తించును :
1. ఇతర రాష్ట్ర రవాణా సంస్థలకు.
2. టౌన్ సర్వీసు రూట్లలో స్టేజికారేజి సర్వీసులు ప్రస్తుతం కలిగివున్నవారు.
3. ఉద్దేశింపబడిన రూటులో 8 కి. మీ. కంటె మించని ఓవర్ లాపింగ్ కలిగిన టౌన్ సర్వీసు రూట్లలో భవిష్యత్తులో స్టేజి కారేజి సర్వీసులు కలిగి వుండేవారు.
4. ఉద్దేశింపబడిన రూటును 8 కి. మీ. కంటె మించని ఓవర్ లాప్ చేయు అట్టి రూటు లేక రూటులకు సంబంధించిన వాటిలో ప్రస్తుతం స్టేజి కారేజి సర్వీసులు కలిగి వున్నవారు.
5. ప్రతిపాదించబడిన రూటులో అంతర్రాష్ట్ర ప్రయాణీకులను ఎక్కించుకొనరాదు లేదా దింపరాదు అన్న షరతునకు లోబడి ప్రతిపాదించబడిన మార్గములో పోవు అంతర్రాష్ట్ర రూటులను ఇవ్వడం స్టేజి కారేజి సర్వీసులున్నవారు.

నాలుగు ప్రత్యేక తపాల బిళ్లలు

హైదరాబాదు మే 14
తంతి - తపాలాశాఖ ఈ నెల 15 వ తేదీన రైళ్ళపై నాలుగు ప్రత్యేక తపాలా బిళ్ళలను విడుదల చేస్తున్నది.

దేశవ్యాపితంగా జరిగే తపాలా బిళ్ళల విడుదల సంబంధంగా యీ నెల 15 న దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు శ్రీ కె. ఎస్. రాజన్ రైల్వే విజయంలో ఆ బిళ్ళలను విడుదల చేస్తారు పోస్టుమాస్టర్ శ్రీ వి. ఎస్. రామతాచారి అధ్యక్షత వహిస్తారు. దక్షిణ మధ్య రైల్వే మండలంలో సీనియర్ మోస్టు రైలు డ్రైవరుకు తపాలా బిళ్ళలన్ను అర్పణ బహూకరిస్తారు.

రైల్వే విజయం, హైదరాబాదు జనరల్ పోస్టాఫీసులోని తపాలా బిళ్ళల బ్యూరో, ఎర్ పోర్టు బ్రాంచి పోస్టాఫీసు (విశాఖపట్నం)లలో రూ. బిళ్ళల అమ్మకానికి ఏర్పాట్లు చేస్తారు.

హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడాలలో సందర్శకుల పోస్టాఫీసుల్లో మొదటి రోజునే ఈ తపాలా బిళ్ళలు అమ్మడానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు. మొదటి రోజున సందర్శకుల పోస్టాఫీసుల్లో వాటి విక్రయం భారతదేశంలో ఇదే మొదలు. తపాలా బిళ్ళల అమ్మే సందర్శక వాహనం ఉదయం గం. 10.45 నుండి 11.15 వరకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద. 11.15 నుండి 12.15 వరకు హైదరాబాద్ రైల్వే స్టేషన్ వద్ద, 12 45 నుండి 1.15 వరకు కాచిగూడ రైల్వేస్టేషన్ వద్ద ఉంటుంది.

ప్రముఖ తపాలా బిళ్లల పేకరణదార్లకు అర్థరాత్రి పోస్టుద్వారా పంపడానికి వీలుగనిస్ ఏర్పాట్లు చేస్తున్నారు.

విశాఖలో చింత పండును శుద్ధిచేసే యూనిట్

విశాఖపట్నం, మే 13
ఏజెన్సీ ఏరియాలో సేకరించబడిన ముడి చింతపండు శుద్ధి చేసేందుకు ఈ సంవత్సరం విశాఖపట్నంలో చింతపండును శుద్ధి చేసే యూనిట్‌ను నెలకొల్పాలని గిరిజన సహకార కార్పొరేషన్ తలపెట్టింది.

మధ్యప్రాచ్య, ఆదికర దేశాలలో చింత పండుకు మంచి గిరాకి వున్న దృష్ట్యా శుద్ధి చేయబడిన చింతపండు వ్యాపారాన్ని పెద్దఎత్తున చేపట్టాలని కార్పొరేషన్ తలపెట్టినట్లు కార్పొరేషన్ వర్గాలు తెలిపాయి.

విశాఖజిల్లా నర్సీపట్నంలో కీకాయపాడి యూనిట్ నెలకొల్పాలని కూడా కార్పొరేషన్ తలపెట్టినట్లు ఈ వర్గాలు తెలిపాయి.

తెలంగాణా ప్రాంతంలో గిరిజన తయారుచేసే యూనిట్‌ను నెలకొల్పే ప్రతిపాదన కూడా వున్నది. ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

వ సంవత్సర ప్రణాళికాకాలానికి తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం జిల్లాలలో కాఫీ తోటలను కూడా కార్పొరేషను పెంచుతుంది.

భారత్ వ్యతిరేక ప్రచారం అదుపులో బంగ్లాదేశ్ వైఫల్యం: భారత్ విచారం

న్యూఢిల్లీ, మే 13
పరకాల సమస్యపై భారతీయ వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లో జరుగుతున్న రెచ్చగొట్టే ప్రచారాన్ని అదుపు చేయడంలో విఫలమైన బంగ్లాదేశ్ ప్రభుత్వ వైఖరివల్ల భారత్ నేడు విచారాన్ని, ఆందోళనను వెలిబుచ్చింది.

మే 18 న పరిహద్దుదాటి పరకాల దిశగా దండుగా వస్తారని చెప్పబడిన వార్తలు ప్రస్తావిస్తూ దీనిని తీవ్రంగా పరిగణించడం జరుగుతుందని తెలియచేసింది.

బంగ్లాదేశ్ కమిషనరు మంత్రి రహిమాన్‌ను విదేశాంగకార్యాలయానికి పిలిపించి భారత ప్రభుత్వ విచారాన్ని, ఆందోళనను తెలియ చేయడం జరిగింది.

రండు దేశాల మధ్య స్నేహమూ మంచి పొరుగు సంబంధాల కొనసాగింపుకు అంతర్జాతీయ సమస్యలన్నీ శాంతియుతంగా పరిష్కారమవ్వడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలన్నీ తీసుకోవాలని రహిమాన్‌కు తెలియ జేయడం జరిగింది.

పరిహద్దులూ, పరకాలకు దాదాపు 16 కిలోమీటర్ల దూరంలో రాజసాహీ మౌలానా భషాని తన అనుచరులతో వచ్చినట్లు అందిన సమాచారాన్ని రహిమాన్‌కు భారత ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు.

15 వ తేదీన దండుగా పరకాలకు బయలుదేరి దానిని "ధ్వంసం" చేయాలని వారు నిశ్చయం చేసుకున్నట్లు తెలియ వచ్చిందని ప్రతినిధి వివరించారు.

కనీస సౌకర్యాలులేని ప్రకాశం కాలనీ

తమ్యూనిస్టు నాయకుల సందర్శన

ఒంగోలు, మే 13
ఒంగోలు పట్టణంలోని ప్రకాశం కాలనీలో యిటీవల 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో భాగంగా ఒంగోలు కాలూరా తహసీల్దారు శ్రీ కాశిదాసు దాదాపు 80 మంది నిరుపేదలకు యిండ్ల స్థలాలను పట్టాలు యిచ్చారు.

వాటిలో పూరిపాకలు వేసుకొని నివసిస్తున్న కార్మికులు కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ కరవది వెంకటేశ్వరరావు, గంగిశెట్టి కోటయ్యలను అభ్యర్థించి, ఆ కాలనీలో పరిస్థితి అంతా వివరిస్తూ వర్షం వస్తే ఊరు ప్రాంతమంతా నిలవ పూరు నీరుపారుతాయనీ, మాకు కనీసం త్రాగటానికి మంచి నీరు యీ ప్రాంతంలో ఎక్కడా లేదని చెప్పుకున్నారు వారు ఆ ప్రాంతమంతా పరిశీలించి, మీరు చెప్పిన పరిస్థితి అంతా ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళతామని తెలియజేశారు.

ఒంగోలు కాలూరా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ దారా అయ్యన్న కూడా వారితోపాటు వున్నారు.

అదుపరి ఆ కాలనీ పెంపుడులో శ్రీ కరవది వెంకటేశ్వర్లు ఎర్రజెండాను ఎగుర వేశారు. (వి. వి.)

కుటుంబనియంత్రణ పథకానికి విదేశీ సహాయం

న్యూఢిల్లీ, మే 13
భారతదేశపు కుటుంబ నియంత్రణ పథకం ప్రపంచంలోనిల్లా అతిపెద్దదిగా నిర్వహించబడుతున్న స్వచ్ఛంద ఉద్యమం కాబట్టి అనేక అంతర్జాతీయ సంస్థలు ఈ పథకం జయప్రదం గావడానికి సహకరించగలవు, సహకరించగలను పరోక్షంగా దానికి ముందుకు వచ్చాయి.

ఆరోగ్య మంత్రిత్వశాఖ అందచేసిన సమాచారం అంతర్జాతీయ సహాయం 1976 77 లో కుటుంబనియంత్రణ పథకానికి అయ్యే వ్యయంలో 20 శాతం పు.టుందని తెలుస్తున్నది.

1976-77 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రు. 70 కోట్లు కుటుంబ నియంత్రణ పథకంపై ఖర్చు చేయవలసింది ఇందులో రు 14 14 కోట్లు విదేశీ సహాయం లభిస్తుంది.

హైదరాబాద్‌లో అరసం 40 వ వార్షికోత్సవ సభ

హైదరాబాదు, మే 13
హైదరాబాద్ అభ్యుదయ రచయితల సంఘం అభ్యుదయ రచయితల సంఘం 40 వ వార్షికోత్సవసభ ఈ నెల 9 వ తేదీన శ్రీమతి పరిమళా సోమేశ్వరి అధ్యక్షతన పాతబస్తీలో జరిగింది

సభలో శ్రీ కుందుర్తి ఆంజనేయులు, శ్రీ అవ్వా రామారావులు ప్రసంగించారు.

శ్రీ గజెల్లి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వక్తలను శ్రీ ఎన్వీ సత్యనారాయణ పరిచయం చేశారు.

అనంతరం 10 మంది యువకవులు కవితలను వల్లెవేశారు. శ్రీ ఎజాజ్ అహమద్ వందన సమర్పణ చేశారు.

197 మందికి వడ్డీ వ్యాపారుల నుండి విముక్తి

హైదరాబాద్, మే 13
స్థానిక మిలిటరీ కంటోన్మెంట్ చెందిన 197 మంది, వారు వడ్డీ వ్యాపారులకు అప్పులివలసిన అప్పుల నుండి స్వేచ్ఛ పొందారు. విన్న సాయంకాలం త్రిమూర్తి పేరి వద్ద జరిగిన వార్షికోత్సవసందర్భంగా వారు స్వేచ్ఛ పొందారు.

20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో భాగంగా స్టేట్ బ్యాంకు వారికి అప్పులు మంజూరు చేసింది. హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజరు రు. 2 30 లక్షల మేరకు రుణాలను అందజేశారు.

సరాసరి వడ్డీ వ్యాపారులవద్ద ఎక్కువ వడ్డీలకు తీసుకున్న అప్పులను తీర్చివేయ గలిగారు.

వడ్డీరేటు 120 శాతం నుండి 209 శాతం వరకు కూడా వుంది. ప్రస్తుతం మంజూరైన అప్పులు 20 వాయిదాలలో రు. 600 నుండి 2000 వేల వరకు చెల్లించవలసి వుంటుంది.

కళాశాలలో వున్నటువంటి 800 మందిలో అప్పుల కొరకు దరఖాస్తులు పెట్టుకొనేందుకు వారికి చాలా జాగ్రత్తగా ఎన్నిక చేయడం జరిగిందని బ్రిగేడియర్ శ్రీ నాగభూషణం చెప్పారు.

త్రిమూర్తి పేరి బ్రాంచి మేనేజరు శ్రీ విశ్వేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

హెల్సింకీ మహాసభ నిర్ణయాల అమలు

టిటో, కారమన్‌లిస్‌ల సంయుక్త ప్రకటన

ఏథెన్స్, మే 14
"ఇతర ప్రాంతాలలో శాంతి, సుస్థిరతకు క్రమంగా పెరుగుతున్నాయి. యూరప్‌లోనిలో ఉద్రిక్తత తగ్గుముఖం పుంజుకోవడం యుగోస్లావియా అధ్యక్షులు టిటో, గ్రీస్ ప్రధాని కాన్‌స్టాంటిన్ కారమన్‌లిస్‌లు ఉద్ఘాటించారు.

గ్రీస్‌లో టిటో నాలుగురోజుల పర్యటన ముగించి సందర్భంగా విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో పై విధంగా వ్యక్తీకరించారు.

హెల్సింకీ మహాసభ నిర్ణయాలు అక్షరాలా అమలుపరచడం, ప్రపంచ మంతటా ఉద్రిక్తత తగ్గించడం అత్యవసరమని అన ఉభయదేశాలు భావిస్తున్నట్లు తెలిపారు

అయితే టిటో విదేశీ వివాదాలపై, అంతర్జాతీయ నిరాయుధీకరణ మహాసభ జరగాలని పిలుపిచ్చారు.

పశ్చిమాసియా సమస్యపట్ల అంకారా తన వ్యక్తంచేస్తూ ఇజ్రాయిల్, అరబ్బు దేశాలమధ్య న్యాయమయిన, సుస్థిరమయిన శాంతి నెలకొల్పాలని ఉభయులు కోరారు.

తమ ఉభయదేశాలమధ్య బాంధవ్య, రాజకీయ, సాంస్కృతిక సంబంధాలు సంతృప్తికరంగా వృద్ధిచెందుతున్నాయన్నారు.

గ్రీస్ ప్రధాని కాన్‌స్టాంటిన్‌మన తమ దేశంలో పర్యటించవలసిందిగా యుగోస్లావియా అధ్యక్షుడు టిటో ఆహ్వానించారు.

గృహ నిర్మాణానికి జాతీయ బ్యాంకుల ద్వారా రుణాలు

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 14
గృహనిర్మాణ కార్యక్రమాలకు ప్రస్తుతం నడిచేస్తున్న ఏజెన్సీలద్వారా మాత్రమే కాక జాతీయ బ్యాంకులద్వారాకూడా పెట్టుబడులు పెట్టాలని సంకల్పించిన సమగ్ర పథకాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఈ విషయాన్ని గురువారం లోక్‌సభలో రెవిన్యూ బ్యాంకింగ్ శాఖలమంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ ముఖ్యంగా తెలియజేశారు.

ప్రస్తుతం గృహనిర్మాణ కార్యక్రమాలకు బ్యాంకులు ఎటువంటిసహాయాన్ని అందించ ఉంలేదు. వివిధహౌసింగ్ బోర్డులు జారీచేసిన రుణ పత్రాలకే బ్యాంకులు పెట్టుబడులు పెడుతున్నాయి. ఈ విధంగా బ్యాంకులు రు. 30 కోట్లకుపైగా పెట్టుబడులు పెట్టాయని అయన తెలిపారు.

డి. యం. కె. నాయకుల ఇళ్ళపై దాడులు జరుపలేదు

తమిళనాడులో డి. యం. కె. అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి, లేదా సభ్యులు ఇళ్ళపై అదాయపన్నుశాఖ అధికారులు దాడులు జరపలేదని, సోదాలు జరపలేదని ఆ రాష్ట్ర లోక్ సభలో శ్రీ ప్రణబ్ ముఖర్జీ తెలియచేశారు అయితే మద్రాసు, పూనాలలోగల రక్షణశాఖ సహకార డిప్యూటీ సెక్రటరీ నివాసాలపై ఈ దాడులు, సోదాలు జరిగాయని అయన తెలిపారు.

జాత్యహంకారం ప్రదర్శిస్తే బ్రిటన్‌కు నిరసన

ఇంగ్లాండ్‌లో భారతీయులపై ఒత్తిడి గురించి చావన్ వివరణ

న్యూఢిల్లీ, మే 14
జాతీయత చట్టంలో జాత్యహంకారం పోకడలున్న మార్పులను బ్రిటిష్ ప్రభుత్వం చేస్తే భారత్ నిరసిస్తుందని విదేశాంగమంత్రి శ్రీ చావన్ నేడు పార్లమెంటులో స్పష్టం చేశారు.

బ్రిటన్‌లో శాశ్వతంగా స్థిరపడిన వేలాది భారతీయులు బ్రిటిష్ పౌరసత్వాన్ని స్వీకరించడమైనా లేక దేశంవదలి వెళ్ళాడమైనా తప్పని స్థితి తెచ్చేందుకు బ్రిటన్ యత్నిస్తుందన్న వార్తలపై ఉభయ సభలలో వాడివేడి తీవ్ర చర్చలకు చావన్ సమాధానమిచ్చారు.

లోక్‌సభలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా రాజ్యసభలో కమ్యూనిస్టు పక్షనాయకులు శ్రీభూపేష్‌గుప్తా శ్రీ ఎస్. కె. పాటిల్ సావధానతీర్మానాలను ప్రతిపాదించారు.

పౌరసత్వం, లేదా దేశ బహిష్కరణకు సిద్ధం కావాలని భారతీయులను బ్రిటిష్ అధికారులు తరిమి చేస్తున్నట్లువచ్చిన వార్తలను చూస్తే బ్రిటిష్ అధికారులకు మనవిచారించగా అవార్తలను నిరాకరించారని చావన్ తెలిపారు. పరిశీలన వ్యవహారాల డిప్యూటీ మంత్రి శ్రీ బిపిన్ పాల్‌దాస్ రాజ్యసభలో ఇదివరలే ప్రకటన చేశారు.

ఈ విషయంలో వచ్చిన అభిప్రాయాల గురించి, కొన్ని వివరణలకోసం శ్రీ ఇంద్రజిత్‌గుప్తా అడిగిన ప్రశ్నలకు చావన్ సమాధానమిచ్చారు. ప్రస్తుతమున్నదు బ్రిటిష్ కామన్ వెల్త్‌లోని సభ్య దేశాలన్నిటికీ వర్తించవ చేయబోతే ఇవి జాతి వివక్షతగా ఉంటుందనీ, భారతీయులను వేరు చేసి పట్టపుకుంటాయి అనిచెప్పారు. వలస వచ్చిన వారిపై మాన్సి అంక్షలు విధించడం 1962 నుండి బ్రిటిష్ విధానంలో సాధారణ రోజుగా ఉంటున్నది.

1948 లోని బ్రిటిష్ జాతీయత చట్టంపై ప్రస్తుతం జరుగుతున్న సమీక్షకు సంబంధించి ఉపయోగాలు చేయవలసుకోలేదని చావన్ చెప్పారు. అయితే ప్రమాదం వచ్చినట్లే అవకాశాన్ని తోసిపుచ్చలేనన్నారు.

పత్రికల్లో వెలువడ్డ ఈ తరహా వార్తలన్ని పరిశీలించి అవి భారతీయులకు కేవలం ఆందోళన కలిగించేవిగా వున్నాయని చావన్ అన్నారు.

ప్రవేశపెట్టినట్లయితే అది భారతీయులకే కాక ఆసియా, ఆఫ్రికా, కరిబియన్ నుండి వచ్చిన వారికి కూడా వర్తించ వచ్చునని చావన్ చెప్పినట్లు తెలిపారు.

సంఘమిత్ర ఆధ్వర్యాన చర్చా గోష్ఠి

హైదరాబాద్, మే 13
సాహిత్య, సాంస్కృతిక సంస్థ సంఘమిత్ర ఆధ్వర్యాన తమిళ కవి కవిత అయిన హైదరాబాదు వి హెచ్ ఇ ఎస్. కమ్యూనిటీ సెంటర్‌లో "పరిమాణం విమర్శావాదాలు" అన్న అంశంపై చర్చా గోష్ఠి జరిగింది.

ఈ సభకు శ్రీ తుంగ్రపుళ్ళ అధ్యక్షత వహించారు. సంస్థ కార్యదర్శి శ్రీ దుల్లా బాబూరావు స్వాగతం చెప్పారు.

ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మిత్రా ప్రసంగించారు. శ్రీ ఎస్. జయప్రకాశ్ వందన సమర్పణ చేశారు.

పాఠశాలల డైరెక్టర్‌చే నిధుల కేటాయింపు

హైదరాబాద్, మే 1
డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వివిధ జిల్లా విద్యాశాఖాధికారులకు ఈ క్రింది విధంగా నిధులను కేటాయించారు.

ఎయిడెడ్ ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూళ్ళగ్రాంట్లక్రింద రు. 3,16 00 200 ఎయిడెడ్ సెకండరీ స్కూళ్ళకు రు. 4 8 : 91 100 ఎలిమెంటరీ స్కూళ్ళ నిర్వహణకు, ముఖ్య పాఠశాలలకు రు. 2 95,48 3.0 సెకండరీ స్కూళ్ళ నిర్వహణకు ముఖ్య పాఠశాలలకు రు. 1 8 0 1,675

ఈ మొత్తాలు 1977 మార్చి 31 లోగా అర్హత చేయాలని జిల్లా విద్యాశాఖాధికారులకు ఆదేశించడం జరిగింది.

హైదరాబాద్‌లో వర్షం

హైదరాబాదు, మే 14
నగరంలో గురువారం సాయంత్రం 4 గంటల సమయంలో ఉరుములతో కూడిన వర్షం కురిసింది. ఈదురుగాలి వీచింది. ఆ సమయంలో కొద్ది సేపు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

ట్రాక్టర్ ప్రమాదంలో నలుగురు మృతి

సూర్ (పశ్చిమగోదావరి), మే 14
ఇక్కడకు దగ్గరలోని గ్రామంవద్ద పెళ్ళి వారిని తీసుకెళుతున్న ట్రాక్టరు ఒకటి వంతెన గోడను ఢీకొన్న ప్రమాదంలో అక్కడి కక్కడే నలుగురు మరణించారు.

మరొక వ్యక్తికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

గ్రామీణ విద్యుదీకరణలో చిత్తూరుజిల్లా ప్రథమస్థానం

హైదరాబాద్, మే 14
ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ విద్యుదీకరణ విషయంలో చిత్తూరు జిల్లాది అగ్రస్థానం.

ఈ జిల్లాలోని మొత్తం 1066 గ్రామాలలో 748 గ్రామాలకు యిప్పటికే విద్యుత్ సరఫరా అందచేయబడింది. అంటే సుమారు 70 శాతం గ్రామాలకు విద్యుత్ సౌకర్యం అభివృద్ధి అయినట్లే.

వ్యవసాయానికి వినియోగించబడే సంపు సెట్ల సంఖ్యలో కూడా ఈ జిల్లా ప్రథమ స్థానంలో వుంది. 40 వేలకుపైగా సంపు సెట్లు ఈ జిల్లాలో వున్నాయి.

పిడుగుపాటువల్ల యిద్దరు మృతి

పిడుగురాళ్ళ మే 11
గుంటూరు జిల్లా, పల్నాడు తాలూకా వేమవరం గ్రామంలో యీనెల 11 న పిడుగుపడి మీరాల రామస్వామి అనే హరిజనుడు మృతి చెందాడు. ఈ సేవలకి ముగ్గురు చిన్న పిలలున్నారు.

అదే సమయంలో కొత్తపాలెంలో మరొకరు మృతి చెందారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
(50) ఫారం S. T. U.
స్కీము నెం. 222/76

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు 1964 యొక్క 315 వ రూలు)

సమర్థవంతమైన, యుక్తమైన, లాభసాటియైన, సక్రమమైన పద్ధతులలో సమన్వయాత్మకమైన రోడ్డు రవాణా సర్వీసు కలుగజేసే ప్రయోజనం దృష్ట్యా ప్రజా ప్రయోజనాలకు అవసరమైనట్లుగా ఈ క్రింది షెడ్యూలులో తెలియజేయబడిన ఎరియా/రూటులకు సంబంధించిన రోడ్ ట్రాన్స్‌పోర్టు సర్వీసును ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నడిపి నిర్వహించాలని రాష్ట్ర రవాణాసంస్థ అభిప్రాయపడుతున్నది.

షెడ్యూలు II క్రింద తెలియజేయబడినట్లుగా ఇందు నిమిత్తం రాష్ట్ర రవాణాసంస్థ ఒక పథకాన్ని తయారు చేసినది. ప్రజలకు తెలియజేసేందుకు వీలుగా 1939 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 68-సి లో కోరినట్లుగా ఈ పథకాన్ని ఈ క్రింద తెలియజేస్తున్నాం

షెడ్యూలు I

1. సంకల్పించిన స్కీముకు సంబంధించిన ఎరియా లేక రూటు. చిత్తూరు - పీలేరు

షెడ్యూలు II

1. రూటు (జయలుదేడు కేంద్రం మరియు పెట్రోలు సప్లయిగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవు). చిత్తూరు - ఎర్రావారిపాళెం వయా బరక (35 కి. మీ.)
2. ఏరియా (జయలుదేడు కేంద్రాలు, మరియు పెట్రోలు, మధ్యగల ముఖ్యమైన సేవలు మరియు రూటు పొడవుతో రూట్లుయొక్క పేర్లు) —
3. పట్టణసర్వీసులా లేక మొఫిసిల్ సర్వీసులా లేక రెండూనా. మొఫిసిల్ సర్వీస్ - స్టేజి కారేజి.
4. పూర్తిగా లేదా పాక్షికంగాగాని లేదా ఇతరత్రా ఇతర వ్యక్తులు గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణాసంస్థ ప్రతి రూటులోను నడపవలసిన గరిష్ట మరియు కనిష్ట వాహనముల సంఖ్య. దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొన బడినది మినహా ఉద్దేశింపబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూట్లలో స్టేజి కారేజి సర్వీసులు కలిగి వున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో స్టేజి కారేజి సర్వీసులు కలిగివున్న ఇతర వ్యక్తుల పూర్తి మినహాయింపులతో దిగువ తెలియపర్చబడిన బస్సులు నడుపుటకు ఉద్దేశింపబడినవి.
   (ఎ) గరిష్ట సంఖ్య — 2
   (బి) కనిష్ట సంఖ్య — 1
   (సి) టైపు — సెలూన్
   (డి) కెపాసిటి — 44 - 60 సీటింగ్ కెపాసిటి
5. పూర్తిగా లేదా పాక్షికంగాగాని లేదా ఇతరత్రా ఇతర వ్యక్తులు గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణాసంస్థ ప్రతి రూటులో నడుపవలసిన గరిష్ట మరియు కనిష్ట ట్రిప్పుల సంఖ్య. దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొన బడినది మినహా ఉద్దేశింపబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూట్లలో స్టేజి కారేజి సర్వీసులు కలిగి వున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో స్టేజి కారేజి సర్వీసులు కలిగివున్న ఇతర వ్యక్తుల పూర్తి మినహాయింపులత

హరిజనుల ఇళ్ళు వౌర్జన్యంగా పీకివేత

తణుకు భూస్వాముల ఆకృత్యం

(విశాలాంధ్ర విలేకరి)

తణుకు, మే 12

తణుకు పౌరపూరలో, అద్దె కొంపలలో నివసిస్తూ కూలి పని ఆధారంగా బ్రతుకు కున్న నిరుపేదలైన హరిజనులు, పూరి పైకప్పు, "కొమరవెంకోట్టు"కు ప్రక్కగా వున్న జిల్లా సరిహద్దుకు సంబంధించిన స్థలములో మార్చి 1 వ తేదీన, 20 పూరి గుడిసెలు వేసుకొన్నారు. రోడు పొడవునా వున్న పొలాలకు సంబంధించిన భూస్వాములు మార్చి 9 వ తేదీన ఇళ్ళు డగ్గర మొలాడు లేని సమయంలో వారు వారి పొలాల్లో వౌర్జన్యంగా వచ్చి హరిజనులు వేసుకున్న పాకలను పీకివేసి బ్రాస్టుమీద కలప వేసికొని వెళ్ళిపోయారు. ఇళ్ళను పీకి వేయడంలో వున్న ముగురిలాడు, మిగతా స్త్రీలు ఎన్నో వేదాల వేడుకొన్నప్పటికీ, వారిమీద ఆలకించకుండా "మాపొలాలకు ప్రక్కనావున్న రోడ్డుప్రక్కన స్థలాలలో ఇళ్ళు వేసుకోవాలికి మీకు ఎవరు అధికారమిచ్చారు? మా పొలాల కానుకని వున్నవన్నమెంటు స్థలాలు మేమే వాడుకోవాలి గాని అడ్డమైన వాళ్ళంతా వచ్చి, ఇక్కడ గుడిసెలు వేసుకుంటే మేము సహించేది లేదు" అంటూ అసభ్య పదాలు తిడుతూ భూస్వాముల వెళ్ళిపోయారు.

భూస్వాముల దురాక్రమణలో వున్న ప్రభుత్వ బంజరు

ఆరోజు సాయంత్రం కూలిపనులనుండి వచ్చిన వారికి జరిగిన వౌర్జన్యం తెలిసికొని, భూస్వాములను అడిగే ధైర్యంలేక తమకు జరిగిన అన్యాయాన్ని పెద్దిగాములద్వారా కలెక్టరుకు, జిల్లా పోలీసు వెల్ఫేర్ ఆఫీసరుకు పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసుకొనటం జరిగింది. కలెక్టరుగారి జోక్యము వలన తణుకు డిప్యూటీ తహసీల్దారు, పెద్దవి సమీక్షించి డి వోగారు సర్వేబృందంతో మార్చి 4 వ తేదీన హరిజనుల ఇళ్ళు పీకివేయబడిన స్థలము తిగ్గంకువచ్చి, సర్వే చేయించగా పేదవారి ఇళ్ళను పీకివేసిన భూస్వాములు వారి వారి పొలాల పాడిపుగా రెవిన్యూ పుటిపాత్ పోరంబోకు స్థలాన్ని 80 లింకులు వెడల్పు మేరకు ఆక్రమించుకున్నట్లు అనుభవిస్తున్నట్లు రుజువైంది.

అనంతరం డిప్యూటీ తహసీల్దారు హరిజనుల దగ్గర నోటు మెంటు తీసుకొని, తణుకు భూస్వాములు దౌర్జన్యంగా తీసుకుపోయిన కలపనూ పోలీసులద్వారా వెంటనే ఇప్పించి పని హామీ ఇచ్చారు.

సదుసిటీలోని విలవనీలేని ఆ హరిజనులు తణుకు సర్కిల్ ఇన్స్పెక్టర్ దగ్గరకువెళ్ళి విషయం చెప్పుకున్నారు. భూస్వాముల నుండి తమకు రక్షణ కల్పిస్తానని సర్కిల్ ఇన్స్పెక్టర్ హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రికి మెమొరాండం

తరువాత ఈ విషయాన్ని స్థానిక జనసంఘం నాయకులు శ్రీ వంకా సత్యనారాయణగారు తీసుకువెళ్ళగా ఆయన ముఖ్యమంత్రికి తెలియజేశారు.

లక్షెట్టిపేట తాలూకాలో

లక్షెట్టిపేట, మే 13

లక్షెట్టిపేట తాలూకాలోని ఇడా భూస్వాములు కబ్జాదారులు, కౌలిన సన్నులకి పన్నులు తగ్గించి 7 వ తేదీ ఎర్రజండా హరిజనులపక్షంగా మండలో జరిగిన సభను ఏర్పాటుచేసిన పండర్వంగా పేదిక అంతా ఇడా భూస్వాములతో నిండివున్న సమయంలో, వెళ్ళని కిందట భూస్వాములు తమ స్వాధీనంలోవున్న భూమిని కౌలుదారులకు ఎందుకు దక్కకుండా సరిపడం తమని కొంచెం హరిజనులు ప్రశ్నించడం జరిగింది.

దీనిపై ఆగ్రహించిన భూస్వాములు ఒక పేద రైతును కొట్టారు. హరిజనుల్ని తంపుతామని బెదిరించారు.

ఆక్రమాలకు పూనుకుని ప్రజలను మోసం చేస్తున్న ఈ భూస్వాములు కల్యాణమని పోలీసులకు తప్పుడు రిపోర్టులు ఇచ్చిన కారణంగా ఆ రాత్రే యస్. ఎస్. జి. శంకర్, యస్ కుమార్, కొమరయ్య, కొమరయ్యలను పోలీసులు అరెస్టుచేసి 3 రోజులు జైలులో పెట్టడం జరిగింది.

(వి. వి.)

తణుకులో హోటల్ రేట్లు తగ్గింపు

తణుకు, మే 13

కాఫీ భోజన హోటల్ ధరలను తగ్గించవలసి తణుకు కాలూకా యువజన సమాఖ్య ప్రదర్శన జరిపి తహసీల్దారు, కలెక్టరుకు మెమొరాండాలు పంపిన అనంతరం ఈనెల 5 వ తేదీన అఖిల భారత ప్రజాసంఘంలో హోటళ్ళ యజమానులు యువజన కార్యకర్తల సమావేశంలో రేట్లు తగ్గించుకు యజమానులు అంగీకరించారు.

ఈ సమావేశంలో యువజన కార్యకర్తలు శ్రీ జి. అరుణ కుమారి, కె. కుమారి టి. జయరామలు పాల్గొన్నారు.

సంగీత విద్వత్సభ వార్షికోత్సవాలు

రాజమండ్రి, మే 13

సంగీత విద్వత్సభ శ్రీ త్యాగరాజ జయంతి పర్వపు వార్షికోత్సవాలు యీ నెల 9 వ తేదీనుండి 11వ తేదీవరకూ శ్రీ దుర్గా వెంకట రమణారావు కళ్యాణమండపంలో జరిగాయి.

9 వ తేదీ ఉదయం విజయలక్ష్మి ప్రముఖ సంగీత నృత్యకళాకారుల మధ్య త్యాగరాజస్వామి పోటీలు పాల్గొంటు జరిపారు.

సాయంత్రం ఉత్సవాల ప్రారంభ సభ కళ్యాణ మండపంలో సి. టి. ఆర్. ఐ డైరెక్టర్ శ్రీ ఎస్. సి. గోపాలదాస్యులు అధ్యక్షతన జరిగింది.

సంగీత విద్వత్సభ అధ్యక్షులు శ్రీ నార్ల తాతిదేవేశ్వరుడు స్వాగతం చెప్పారు.

ధవళేశ్వరం బ్యారేజీ సూపరింటెండెంటు శ్రీ డి. వి. ఎస్. రాజు ఉత్సవ సభను ప్రారంభించారు. శ్రీ కాకి రామకృష్ణారావు వందన సమర్పణ చేశారు.

అనంతరం శ్రీమతి ఎస్. సి. జానకి గాత్రకచేరి శ్రీమతి జి. వి. రామకుమారి (విజయవాడ) వయొలిన్, శ్రీమతి టి. సరళాదేవి కృష్ణమూర్తి (తణుకు) మృదంగం సహకారంగా సంగీత కచేరీలు ప్రారంభమైనాయి.

శ్రీమతి తన్మయ సుమిత్ర హిందూస్థానీ కాస్త్రీయ సంగీత కచేరి శ్రీ ఇనుకుర్తి సత్యనారాయణ హార్మోనియం శ్రీ డి. ఎ. రావు తబలాల సహకారంతో జరిగింది. ఈ సంగీత సభలో శ్రీ టి. ఎస్. శేషు గోపాల్ (మదురై) నా. పళనివేలు, కుమారి. ఎ. శేషు కుమారి శ్రీ ఎర్. జానకి, హిందూస్థానీ శ్రీమతి పెద్దిరాజు గంగాభవాని శ్రీరంగం బూరి వెంకటరత్నాజాన్లు గాత్రకచేరీలు, శ్రీ ఎస్. వాసుదేవ్ ఫ్లూట్ కచేరీ, శ్రీమతి త్రిపురారి సీతాలక్ష్మి వీణకచేరీలూ జరిగాయి.

9 వ తేదీ సిద్ధిఅలు గాత్రం, వీణ, సితార్, తబలా, మృదంగం పోటీలు జరిగాయి.

ఇవేగాక శ్రీమతి అన్నాజత్తుల జులి వేంకటరత్నం జానకిరామం, నిరంజనీ కొంపల్లి కనకవల్లి భరతనాట్యం గౌతమ జానకిహార్, జాగర్లమూడి జానకి వాల్యం ప్రదర్శనలు జరిగాయి.

బాలల పోటీలలో నెగ్గిన వారికి శ్రీ దుర్గా వెంకట రమణారావు చివరి రోజున బహుమతి ప్రదానం చేశారు.

భూ సంస్కరణల అమలుపై ఆర్. డి. ఓ. కార్యాలయం

రాజమండ్రి, మే 13

భూ సంస్కరణల అమలుపై రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం నిన్నటి నుండి స్థానిక శేషాయిమెట్ట పాత డైట్ బ్యాంక్ భవనంలో పని ప్రారంభించింది.

ఈ కార్యాలయంలో రామచంద్రపురం, అమలాపురం, రంపచోడవరం తాలూకాల కేసులు తీర్చి వస్తారు.

వేలాది బస్తాల ధాన్యం, బియ్యం లాట్లు ధ్వంసం

రాజమండ్రి, మే 13

పౌరసరఫరాల కార్పొరేషన్ గోదావరి జిల్లా లేక అమలయిన వేలాది గోనెల బియ్యం, ధాన్యం, బస్తాలను లాట్లు కట్టడం జరిగింది.

అమలయిన కట్టెల స్టాకులకు కొన్నిటికి పోలీసుల గుడ్డలు కప్పారు. కొన్ని లాట్లకు ఎటువంటి ఆచ్ఛాదనా లేదు. 10 వ తేదీ సాయంత్రం ఇక్కడకు కురిసిన వర్షానికి ఆచ్ఛాదనలేని లాట్లలోని గోధుమ, బియ్యం, ధాన్యం తడిసిపోవడం జరిగింది. ఇక్కడ మొత్తం 120 స్టాకులలో లాట్లు వున్నట్లు ఒక్కొక్క లాట్లకి రెండు వేల బస్తాలు వుంటాయి. అంటే లాట్లకు పైగా తడిసి పోయినట్లు తెలిసింది.

(వి. వి.)

దేవి పిలుస్ REGD.
వాడండి ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక అరిచోయినబహిష్టేమ్
స్థితులకుమరియు క్రమముగ ఎక్కువగా వచ్చుచున్నదు
SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
MFRS: SEEMU & CO., MADRAS-21
సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు
విజయవాడ-1

5 వ వారం
విజయవాడ.... అప్సర A.C.
వైజాగ్..... మనోరమ DE-LUXE
గుంటూరు..... శ్రీవిజయలక్ష్మి
A.K. నాడియాడ్ వారి సమర్పణలో
సెంటర్ సింహం
కూర్పు: పేకరం
సంగీతం: కల్యాణ్‌జీ ఆనంద్‌జీ
శ్రీ విజయలక్ష్మి పిక్చర్స్ వారి
ప్రెసెంట్: జయలక్ష్మి



రేడియో

ఆదివారం మే 16
శక 1898 వైశాఖ 26

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కి. హె.)

6.00 వందే మాతరం: 6.10 భక్తి రంజని: 6.55 కొత్తపాటలు: 7.15 జానపద గేయాలు: 7.45 చిత్రసీమ - సంసారం, రాముడే దేవుడు, శ్రీరామకథ, రాముని మించిన రాముడు, మంచి మనుషులు: 8.00 వార్తలు: 8.15 ఈ మాసపు పాటలు: 8.30 చిత్రసీమ - పుణ్యవతి చీకటి వెలుగులు: బాణు: 12.00 ఆంధ్ర సంగీతం - రాగం: 1.00 చిత్రసీమ - మంచి మనిషి, కార్మికులు, రహస్యం, కోడెనాగు, ఇన్నాటి కథలు, ప్రేమ: 2.00 బాల వినోదం: 2.00 సంక్షిప్త శబ్ద చిత్రం: 5.30 లలిత సంగీతం: 5.45 పంగీతము: 7.45 ఈ నాటి విషయం: 8.00 మీడు కోరిన పాటలు: 8.30 ఆంధ్రప్రదేశ్ ఆర్ డి పార్టు: 9.30 వార్తలు, 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కి. హె.)

6.00 వందే మాతరం, సుప్రభాతం: ప్రసార వేళలు: 6.10 భక్తి రంజని: దేశభక్తి గేయం, పదాలిక (బహ్మాంధ్ర కీర్తనలు: సమ్మతి గీతాలు: 7.10 జానపద గేయాలు: 7.40 చదువులు: 7.45 చిత్ర తరంగిణి: 8.40 పొమ్మనిపుల: 9.00 వార్తలు: 11.45 చిత్ర తరంగిణి: 1.00 చిత్ర తరంగిణి: 2.40 వి ఎస్ లక్ష్మీరావు మయోనీస్ జె సింహాచలం - మన్నూరు: 3.00 సంక్షిప్త శబ్దచిత్రాలు: 5.30 ఎస్ ఎస్ గోపాలకృష్ణన్ - వయోలిన్: 5.45 హిందీ పాఠం: 6.05 పొట్టి - పాటలు: 6.40 యువవాణి: 7.45 హిందూస్థాని వీణ: 8.00 సమకాలీనిని - చంద్రశేఖరి శ్రీపాదశర్మ: 8.15 చిత్ర - చిన్న పాటకు: 8.40 ఆంధ్ర ప్రదేశ్ ఆర్ డి పార్టు: 9.20 అమ్మల పిల్లలకు దూరదర్శన్ కూడా కలదేమనం: 10.30 ప్రసార సమాప్తి.

మార్కెట్ ధరలు

విజయవాడ, మే 14

విజయవాడ అనిమెంటీ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 13-5-76 నాటి పోటు ధరలు. (క్వింటాల్ నకు సంచి, కమ్మలు, సన్నులు మినహా)

ధాన్యం

	సరాసరి	అత్యల్పం
విజయవాడ	100.00	90.00

బియ్యం

విజయవాడ	175.00	180.00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	190.00	200.00
రాజమండ్రి	12 000	195.00

	పెసలు	శనగలు
విజయవాడ	150.00	180.00
రాజమండ్రి	165.00	—
గుంటూరు	1 5.00	122.00

పేరుశనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	470.00
సంక్రాంతి	212.00	445.50

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	181.00	178.50
కాకినాడ గూడెం	204.00	186.00

పసుపు

	కొమ్ములు	గుండలు
కడప	223.25	211.25

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	725.00	650.00

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	300 00	250.0

కొబ్బరికాయలు (100 కొబ్బరి కాయలు)

	హాఫ్	పూర్తి
విజయవాడ	600.00	700.00
పాలకొల్లు	500.00	800.00

బొంబాయి

బంగాళాదుంప క్వింటాలు 10 గ్రాములు	620.00
పండి	1200 0

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: సి. రామచంద్రరావు. ముద్రణ: జ్యోతిర్మయి ఆఫ్సెట్ ప్రింటర్స్-విజయవాడ-520004. R. No. 1138/57


పల్లవి ఇంటర్నేషనల్
లక్ష్మీ పిక్చర్స్
లక్ష్మీ పిక్చర్స్
లక్ష్మీ పిక్చర్స